



గజ్యానాయక్‌తండా, ఎక్స్‌రోడ్, తలమడ్ల గ్రామంలో, దోమకొండలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# సీఎం కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

- మ్యానిఫెస్టోను వివరిస్తూ..
- పట్టణంతోపాటు అన్ని గ్రామాల్లో గడపగడపకూ బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం

మాచారెడ్డి/రాజంపేట/దోమకొండ/బీబీపేట్/భిక్కనూరు/కామారెడ్డి రూరల్, నవంబర్ 6 : సీఎం కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం ప్రచారం నిర్వహించారు. గజ్యానాయక్‌తండా, ఎక్స్‌రోడ్ గ్రామంలో సర్పంచ్ హంజీనాయక్ ఆధ్వర్యంలో సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ కామారెడ్డి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తుండడం కామారెడ్డి ప్రజల అదృష్టమని అన్నారు. ప్రతి ఒక్కరూ కారుగుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుందామని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ తోకల కిషన్, పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీధర్‌రావు, భాస్కర్, హన్మాండ్లు, ప్రకాశ్, అబ్దుల్‌ఖాన్, అజీజ్, శ్రీరాంలు పాల్గొన్నారు. రాజంపేట మండలం తలమడ్ల గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ నాయకులు నర్మాల రాజు, రంగ కిషన్‌గౌడ్, రవీందర్ గౌడ్, సాయిరెడ్డి, బాల్‌రెడ్డి, స్వామి, సాయిలు, కార్యకర్తలు పాల్గొన్నారు. దోమకొండతోపాటు అంచనూర్, అంబారీపేట్, ముత్యంపేట్, గొట్టిముక్కుల తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. బీబీపేట్‌తోపాటు మాందాపూర్, యాడారం, ఉప్పర్‌పల్లి, ఇస్సానగర్, మల్కాపూర్, కోనాపూర్ తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. జనగామ గ్రామంలో కామారెడ్డి నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యుడు తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వెంకట్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ.. కామారెడ్డి నియోజకవర్గంలో పోటీచేస్తున్న సీఎం కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. భిక్కనూరు మండలం జంగంపల్లిలో బీఆర్‌ఎస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు బాల్‌చంద్రం, సురేశ్ తదితరులు పాల్గొన్నారు. కామారెడ్డి మండలం శాబ్దిపూర్ గ్రామంలో సర్పంచ్ పస్తం యాదమ్మ, పరశురాం ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు.



బీబీపేట మండల కేంద్రంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు





జనగామలో, జంగంపల్లి, శాబ్దిపూర్‌లో జోరుగా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం




యాడారంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

బీబీపేట్, నవంబర్ 6 : బీబీపేట్ మండలం యాడారం గ్రామంలో బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు సోమవారం బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. యాడారంలో కామారెడ్డి నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యుడు తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఎంపీపీ బాలమణి, వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు వెంకట్‌గౌడ్, ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు కలిసి బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను గుర్తు చేశారు. సీఎం కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు నర్సింహులు, బీఆర్‌ఎస్ నాయకులు సైదుగారి అశోక్‌గౌడ్, మట్ట శ్రీనివాస్, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలను ఆదుకున్నది కేసీఆరే..

### కేసీఆర్ సేవాదళం రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ అమీర్



మాట్లాడుతున్న కేసీఆర్ సేవాదళం రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ అమీర్

కామారెడ్డి, నవంబర్ 6 : గతంలో ఏ ప్రభుత్వం కూడా అన్ని వర్గాల వారికి న్యాయం చేయలేదని కానీ.. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ అన్ని వర్గాలను ఆదుకున్నారని తెలంగాణ రాష్ట్ర కేసీఆర్ సేవాదళం రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ అమీర్ అన్నారు. కామారెడ్డి నియోజకవర్గం నుంచి కేసీఆర్ పోటీ చేస్తు న్న నేపథ్యంలో కేసీఆర్ తరపున ప్రచారంలో పాల్గొన్నారు. ఆయన జిల్లా కేంద్రంలోని శుభం ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేయడంతో మరింత అభివృద్ధి చెందుతుందని అన్నా రు. కామారెడ్డి నియోజకవర్గం నుంచి కేసీఆర్ పోటీ చేయడం కామారెడ్డి ప్రజలకు వరమని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం మైనార్టీలకు సముచిత స్థానం కల్పించలేదని కానీ.. హోంమంత్రి పదవితోపాటు ఇతర పదవులను ఇచ్చిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అని కొనియాడారు. కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మైనార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థులు సూచనలు అందించాలి

కామారెడ్డి, నవంబర్ 6 : నామినేషన్ పత్రాలు తిరస్కరణకు గురికాకుండా పత్రాలు నింపడంలో అభ్యర్థులు తగు సలహాలు, సూచనలు అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ రెవెన్యూ సిబ్బందికి సూచించారు. కామారెడ్డి తహసీల్ కార్యాలయంలో ఫెసిలిటేషన్ సెంటర్ (హెల్ప్‌డెస్క్)లో ఏర్పాటు చేసిన వివిధ కౌంటర్లను ఎస్పీ సింధూశర్మతో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభ్యర్థులు నామినేషన్ అఫిడవిట్ దాఖలు స్వీకరణలో ఎన్నికల నియమావళి మేరకు అను సరించాల్సిన విధానాలపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. నామినేషన్ రోజు నుంచి అభ్యర్థులు ప్రత్యేక బ్యాంకు ఖాతా తెరిచి ఆ ఖాతా నుంచే ఎన్నికల ఖర్చు నిర్వహించాలని, ఖర్చు వివరాలు సంబంధిత రిటర్నింగ్ అధికారులకు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ లత, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీ

భిక్కనూరు, నవంబర్ 6 : భిక్కనూరు టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీల్లో రూ.2లక్షల 81 వేలను పోలీసులు పట్టుకున్నారు. వాహన తనిఖీల్లో భాగంగా భిక్కనూరు టోల్ ప్లాజా వద్ద సోమవారం తనిఖీలు చేపట్టగా రెండు వేర్వేరు కార్ల ల్లో తనిఖీలు నిర్వహించారు. మెదక్‌కు చెందిన హుస్సేన్ కారులో రూ.2లక్షల 10 వేలు, సికింద్రాబాద్‌కు చెందిన ఎ.దేవేందర్‌రెడ్డి కారులో రూ.71 వేలకు సంబంధించిన ఎలాంటి ఆధారాలు లేక పోవడంతో వాటిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు.